



# మన అంకుశం


అవినీతిపై అక్షర సమరం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 92 | బుధవారం 8 జూలై 2026 | పేజీలు : 4 | వెల : 3/-




# నాన్నా.. మీరే నా స్ఫూర్తి! మీ ఆశీస్సులే నా ధైర్యం!!





## వైఎస్సార్‌కు నివాళులర్పించిన మాజీ సీఎం జగన్

### రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

**(అంకుశం, కడప, తాడేపల్లి, జూలై 8):**

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 77వ జయంతి సందర్భంగా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారం భావోద్వేగ నివాళులర్పించారు. 'మీరే నా స్ఫూర్తి.. మీ ఆశీస్సులే నా ధైర్యం.. మిస్ యూ నాన్నా..' అంటూ సోషల్ మీడియా వేదికగా మహానేత వైయస్ఆర్‌ను స్మరించుకున్నారు. ఇడుపులపాయలోని వైయస్ఆర్ ఘాట్ వద్ద మహానేతకు పూలమాలలు సమర్పించి నివాళులర్పిస్తున్న ఫొటోలు ఆయన పంచుకున్నారు. ప్రజాసేవ, సంక్షేమ పాలనకు చిరునామాగా నిలిచిన మహానేత వైయస్ఆర్ ఆశయాలు తనకు ఎల్లప్పుడూ మార్గదర్శకమని, ఆయన ఆశీస్సులే తనకు బలమని వైయస్ జగన్ తన సందేశంలో పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ జయంతి - మిగతా2లో









# పట్టిసీమ ఒట్టిసీమ అన్న జగన్ ఏం సమాధానం చెబుతారు?



### కృష్ణా డెల్టాకు పట్టిసీమతో ఉపిరి
### చంద్రబాబు ముందుచూపుకి నిదర్శనం పట్టిసీమ
### సూపర్ ఎల్ నినో ను సమర్దంగా ఎదుర్కొంటాం
### పట్టిసీమ, తాడిపూడి ఎత్తిపోతల ద్వారా నీటి విడుదల సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు

**(అంకుశం, ఏలూరు/తాడిపూడి, జూలై 8):**

పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యే లోపు గోదావరి వృధా జలాలను కృష్ణ డెల్టాకు తరలించాలన్న ఉన్నతాశయంతో ఏర్పాటు చేసిన పట్టిసీమ ఎత్తిపోతల సత్ఫలితాలు ఇచ్చిందని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. కేవలం రూ. 1300 కోట్ల వ్యయంతో ఏర్పాటుచేసిన పట్టిసీమ వల్ల వేల కోట్ల రూపాయల పంట పండిందన్నారు. బుధవారం ఏలూరు జిల్లా లో పట్టిసీమ, తూర్పు గోదావరి జిల్లా లో తాడిపూడి ఎత్తిపోతల పథకాలకు మోటార్లు ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. పట్టిసీమ డెలివరీ పాయింట్, తాడిపూడి ఎత్తిపోతల ప్రాజెక్టు దగ్గర గోదావరికి జలహారతి ఇచ్చిన మంత్రి నిమ్మల రామానాయుడు, పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను, కష్ణాజలాలతో అనుసంధానం చేసి, నదుల - మిగతా2లో

# రూ.100 కోట్లతో హాస్టళ్ల మరమ్మత్తులు

### హాస్టళ్లు, గురుకుల విద్యార్థులకు 10 శాతం డైట్ ఛార్జీల పెంపు
### ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల్లోని మెరిట్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కేంద్రాలు
### సంక్షేమ శాఖలపై సమీక్షలో సీఎం చంద్రబాబు



**(అంకుశం, అమరావతి, జులై 8):**

హాస్టళ్లు, గురుకులాల స్కూళ్లను రూ.100 కోట్లతో మరమ్మత్తులు చేస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. అదేవిధంగా ప్రభుత్వ వసతి గృహాలు, గురుకులాల్లో చదువుతోన్న విద్యార్థులకు చెల్లించే డైట్ ఛార్జీలను 10 శాతం పెంచాలని నిర్ణయించారు. సీఎం చంద్రబాబు బుధవారం రాష్ట్ర సచివాలయంలో సంక్షేమ శాఖలపై మంత్రులు, అధికారులతో సమీక్షించారు. ప్రస్తుతం ఇస్తున్న డైట్ ఛార్జీల్లో 10 శాతం పెంచాలని ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారుఈ సమీక్ష సందర్భంగా విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంచాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని.. వచ్చే ఏడాది నుంచి పెంచుదామని ఆర్థిక శాఖ అధికారులు సూచించినా... ఈ ఏడాది రెండో త్రైమాసికం నుంచే డైట్ ఛార్జీల పెంపు వర్తింపజేయాలని సీఎం స్పష్టం చేశారు. బలహీనవర్గాల విద్యార్థుల కోసం డైట్ ఛార్జీలు పెంచాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల జీవితాల్లో విద్య ద్వారానే మార్పు వస్తుంది. దీనికి తగినట్టుగానే వారికి అన్ని రకాల అవకాశాలు కల్పించాలి. మెరుగైన విద్య, మౌళిక సదుపాయాలతో పాటు పౌష్టికాహారాన్ని అందించాల్సిన అవసరం ఉంది. ఈ మేరకే డైట్ ఛార్జీలు పెంచుతున్నాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు లబ్ది చేకూర్చే - మిగతా2లో

# దేవుడిపై భక్తిని రాజకీయాలకు బలిచేయొద్దు

### దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

**(అంకుశం, అమరావతి, జూలై 8):**

దేవుడిపై భక్తిని రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించడం, ఆలయాలపై అసత్య ప్రచారాలు చేయడం, కోట్లాది మంది భక్తుల విశ్వాసాలను దెబ్బతీసే ప్రయత్నాలు చేయడం అత్యంత బాధ్యతారాహిత్యమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రంగా ఖండించారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఎలాంటి కుట్రలనైనా రాష్ట్ర ప్రభుత్వం సహించబోదని ఆయన స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ హిందూ ధార్మిక సంస్థలపై అనుమానాలు సష్టించడం, భక్తుల్లో అపోహలు కల్పించడం, ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయడం అనే రాజకీయ ఉద్దేశంతో నిరాధారమైన కథనాలతో వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం అత్యంత దురదష్టకరమైన విషయం అన్నారు. - మిగతా2లో



## వైయస్ఆర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కొప్పవరం గ్రామ వైసిపి నేతలు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 08:** స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వారిలో అనపర్తి మండలం కొప్పవరం గ్రామంలో గ్రామ మాజీ సర్పంచులు తాడి వెంకటరామకృష్ణారెడ్డి, తాడి సూరారెడ్డి, ఉప సర్పంచ్ మల్లిడి వీర్రాఘవరెడ్డి, మాజీ ఎంపీటీసీ కర్రి సర్రెడ్డి, అనపర్తి మండల సోషల్ మీడియా కన్వీనర్ గొలుగూరి దుర్గారెడ్డి, మల్లిడి సోమిరెడ్డి, మల్లిడి సంజీవరెడ్డి, కర్రి వెంకటరెడ్డి, గోగు వీరవెంకట సత్యనారాయణ, కర్రి రామరెడ్డి, పోతంశెట్టి ఆది మణికంఠ రెడ్డి, కొవ్వూరి హరినాధ రెడ్డి, కర్రి సత్యనారాయణ రెడ్డి, సత్తి ప్రదీప్ రెడ్డి, కోళ్లపర్తి సత్యనారాయణ, సత్తి శ్రీనివాస్ రెడ్డి, బురిడి జగన్నాదం, పొన్నాడ నాగన్న, బండారు ప్రకాశం, దాసరి శ్రీనివాస్ రావు, కాకిలేటి వీర్రాజు, సిద్దబత్తుల చంద్రరావు, ఇసుకపాటి సూర్యప్రకాష్, కర్రి వెంకటరామరెడ్డి, బేతిరెడ్డి వీరవెంకట సత్యనారాయణ రెడ్డి, టిళ్లపూడి చిన్న, కర్రి వెంకటరెడ్డి, కర్రి రామరెడ్డి, కర్రి వెంకటరెడ్డి ఉన్నారు.

## కావలి కోట్రేష్ ను ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



**అంకుశం న్యూస్,రాయదుర్గం,జులై : 8** గత పదవీ కాలంలో నిరుద్యోగ సమస్యలు, విద్య, వైద్యం, ఉపాధి అంశాలపై కోట్రేష్ చేసిన పోరాటాలను, యువతకు అందించిన నాయకత్వాన్ని గుర్తించి రాష్ట్ర నాయకత్వం, సిపిఐ జిల్లా నాయకత్వం మరోసారి ఈ బాధ్యతలు అప్పగించారు. అనంతపురం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కావలి కోట్రేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిరుద్యోగ వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు నిర్వహిస్తాం,విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలను పేద యువతకు అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అడుగులు వేయాలి జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనకు విస్తృత అవగాహన కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలి. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 2 లక్షల 30 వేల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి. మెగా డీఎస్సీలో జరిగిన అవకతవకలపై న్యాయ విచారణ జరిపించాలి. పరిశ్రమలు కల్పించి ఉద్యోగాలు ఇవ్వడంలో, వాలంటీర్ వ్యవస్థను పటిష్టపరచడంలో, కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది నిరుద్యోగ భృతి హామీని విస్మరించి నిరుద్యోగులను మోసం చేసిన కూటమి ప్రభుత్వంపై ఉద్యమాలు కొనసాగుతాయి అని తెలిపారు. "నాపై నమ్మకం ఉంచి మరోసారి ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర ఏఐవైఎఫ్ నాయకత్వానికి, సిపిఐ జిల్లా నాయకత్వానికి, జిల్లా కమిటీ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. యువత ఎదుర్కొంటున్న సమస్యలపై, ప్రజా సమస్యలపై రాబోయే రోజుల్లో మరింత ఉధృతంగా పోరాటాలు చేస్తాం. హెచ్ నిరుద్యోగులు పక్షాన, పెద్ద మధ్యతరగతి విద్యార్థులు యువత ప్రజలు పక్షాన ఉద్యమాలకు శ్రీకారం చుడతాను" అని తెలిపారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)లో ఏ మాత్రం నిర్లక్ష్యం చేయవద్దు -- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



అంకుశం న్యూస్, పుట్టపర్తి,జూలై:8:బుధవారం పుట్టపర్తి టీడీపీ కార్యాలయంలో పుట్టపర్తి అర్బన్ పరిధిలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రత్యేక సర్వేపై క్లస్టర్ ఇంచార్జ్‌లు,బూత్ కన్వీనర్లు,కో-కన్వీనర్లతో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ,ప్రతి బూత్ లెవెల్ ఏజెంట్ ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, మరణించిన వారు,ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిపోయిన వారి పేర్లను నిబంధనల ప్రకారం గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు.ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితమైన సమాచారం నమోదు చేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా సర్వే నిర్వహించి,గడువులోపు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.పార్టీ నాయకులు,క్లస్టర్ ఇంచార్జ్‌లు,బూత్ కన్వీనర్లు,కో-కన్వీనర్లు పరస్పర సమన్వయంతో పనిచేసి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సర్ సర్వే పై పుట్టపర్తి అర్బన్ పార్టీ పరిశీలకులు మల్లిరెడ్డి ,నాగరాజు ,మంజునాథ్ రెడ్డి,పుట్టపర్తి అర్బన్ పార్టీ నాయకులు శ్రీరాములు, ఉమాపతి ,మాల మనోహర్,సుధాకర్ , జయప్రకాష్ ,క్లస్టర్ ఇంచార్జ్‌లు, బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు టీడీపీ మహిళా నేతలు పద్మావతి ,రమణమ్మ ,చెన్నకృష్ణమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విడపనకల్ లో వైఎస్ఆర్ జయంతి వేడుకలు



**అంకుశం న్యూస్ విడపనకల్ జూలై 8 :** విడపనకల్ మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో బస్టాండ్ సర్కిల్ లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.,ఆయన అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలు,రైతు,పేద,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను కొనియాడారు.వైఎస్ఆర్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు అండగా నిలవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విడపనకల్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కరణం పుష్పవతి భీమిరెడ్డి,రాష్ట్ర,జిల్లా అధికార ప్రతినిధులు,కార్యదర్శి కరణం భీమరెడ్డి,సీపీ వీరన్న,భరత్ రెడ్డి,మండల కన్వీనర్ రమేష్,పార్టీ మండల ఇన్‌చార్జ్ ముత్తుకూరు అశోక్ కుమార్,మండల ఉపాధ్యక్షులు బోయ నాగేంద్ర,గిరిబాబు,ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి సుంకన్న,యూత్ లీడర్ దేశాయి సిద్ధార్థతో పాటు వివిధ గ్రామాల వైసీపీ నాయకులు హంపయ్య,ప్రసాద్,మోదుపల్లి మురళీమోహన్,,పెద్దన్న,రామాంజనేయులు,మహేష్ రామన్న, శేఖర్, నెట్టికల్లు,లాలెప్ప,రాజగోపాల్,రాజశేఖర్,చిట్టిబాబు,సంజప్ప,గౌడ్ తో పాటు పలువురు పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాన్నా.. మీరే నా స్ఫూర్తి!.. మీ ఆశీస్సులే నా ధైర్యం!!

-మొదటిపేజీ తరువాయి

వేడుకలను ఆ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాడేపల్లిలో వైయస్ఆర్‌సీపీ స్టేట్ కో--ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ మంత్రులు జోగి రమేష్, వెలగపూడి శ్రీనివాస్, శైలజానాథ్, మాజీ ఎంపీ నందిగం సురేష్, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు, ఎమ్మెల్సీ రుహుల్లా తదితరులు కేక్ కట్ చేసి వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ, వైయస్ఆర్ తీసుకొచ్చిన ప్రతి సంక్షేమ పథకం వెనుక ప్రజలకు ఎంత ఎక్కువ మేలు చేయాలనే ఆలోచనే ఉండేదన్నారు. పాదయాత్ర తర్వాత ప్రజల కష్టాలను మరింత లోతుగా అర్థం చేసుకున్న మహానేత, అధికారంలో ఉన్న ప్రతి క్షణం ప్రజల కోసమే పనిచేశారని చెప్పారు. అధికారం అనేది సేవ అనే భావనతో పాలన అందించిన అరుదైన నాయకుడు వైయస్ఆర్ అని కొనియాడారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి కూడా అదే ప్రజాసేవా స్ఫూర్తితో పనిచేస్తున్నారని సజ్జల అన్నారు. ఎన్నో కష్టాలు, కుట్రలు ఎదుర్కొన్నప్పటికీ ప్రజల కోసం నిలబడ్డారని, తండ్రి మరణంతో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ఓదార్చేందుకు ఓదార్పు యాత్ర చేసి వారికి ఆర్థికంగా, మానసికంగా అండగా నిలిచారని గుర్తు చేశారు.

## రూ.100 కోట్లతో హాస్టళ్ల మరమ్మత్తులు



-మొదటిపేజీ తరువాయి

విషయంలో వారికి కలిగే ప్రయోజనాన్ని పరిగణనలోకి తీసుకోవాలి' అని సీఎం చంద్రబాబు అన్నారు. హాస్టళ్లు, గురుకులాల్లో చదివే విద్యార్థులను ఉన్నత విద్య, పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేసేలా చర్యలు తీసుకోవాలి. ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ వంటి పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచేలా శిక్షణ ఇప్పించాలి. పోటీ పరీక్షలకు గురుకులాల్లో చదువుతోన్న విద్యార్థులను సిద్ధం చేయాలి. సమీక్షలో మంత్రులు డీబీవీ స్వామి, ఎస్. సవిత, సంధ్యారాణి, ఎన్ఎండీ ఫరూక్, మైనార్టీ సంక్షేమ సలహాదారు మహ్మద్ షరీఫ్ సహా వివిధ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## దేవుడిపై భక్తిని రాజకీయాలకు బలిచేయొద్దు

-మొదటిపేజీ తరువాయి

అదే విధంగా దేవాదాయ శాఖపై అసంపూర్ణ గణాంకాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ధర్మ పరిరక్షణ, ఆలయాల సమగ్రాభివద్ధి, భక్తులకు అత్యుత్తమ సేవలందించడం, పారదర్శక పాలనను మరింత బలోపేతం చేయడం పట్ల ప్రభుత్వం సంపూర్ణ నిబద్ధతతో పనిచేస్తోందన్నారు. విమర్శలు చేయాలంటే పూర్తి వాస్తవాలు, సమగ్ర గణాంకాలు, నిర్ధారిత సమాచారం ఆధారంగానే చేయాలని, అసత్యాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలను ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. కొన్ని గణాంకాలను మాత్రమే చూపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరిగిందని మంత్రి విమర్శించారు. వాస్తవానికి విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం, అన్నవరం, శ్రీశైలం, సింహాచలం, ద్వారకా తిరుమల, శ్రీకాళహస్తి, కాణిపాకం తదితర ప్రధాన దేవాలయాల్లో మొత్తం ఆదాయం, హుండీ ఆదాయం, భక్తుల సంఖ్య అన్నీ పెరిగాయని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ సలహాదారులు సీతారామాంజనేయ ప్రసాద్ , కమినషర్ రామచంద్రమోహన్ పాల్గొన్నారు

## పట్టిసీమ ఒట్టిసీమ అన్న జగన్ ఏం సమాధానం చెబుతారు?



-మొదటిపేజీ తరువాయి

అనుసంధానానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. నాడు పట్టిసీమ ఒట్టిసీమ అన్న జగన్, ఇప్పుడు ఏముఖం పెట్టుకుని సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఇప్పటివరకు పట్టిసీమ ద్వారా 442 కు పైగా టీఎంసీ లను కష్ణా డెల్టాకు తరలించాం. 50వేల కోట్ల ఆదాయాన్ని సష్టించామని ఆయన అన్నారు. దూరదష్టి, ముందుచూపు, నిర్మాణాత్మక ఆలోచన కలిగిన నాయకుడు ఉంటే ప్రజలకు ఏవిధంగా మేలు జరుగుతుందో పట్టిసీమే ఉదాహరణ అని మంత్రి పేర్కొన్నారు. ఆల్మట్టి నుండి జూరాల, తుంగభద్ర, శ్రీశైలం, నాగార్జున సాగర్ వరకు ఖాళీ జలాశయాలతో ఉన్న కష్ణా కు ఈ పట్టిసీమ నేడు ఉపిరి పోస్తుందన్నారు. చంద్రబాబు సూచనలతో సూపర్ ఎల్ నినోను సమర్ధంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి రామానాయుడు చెప్పారు. ముందస్తు ప్రణాళికలతో ప్రతి నీటి బొట్టునూ సమర్ధంగా వినియోగించుకుంటున్నామన్నారు. ఎల్ ని నో, సూపర్ ఎల్ నినో ల గురించి ప్రపంచవ్యాప్తంగా ఆందోళన చెందుతున్న ప్రస్తుత తరుణంలో మన రాష్ట్రంలో ఈ ఉపద్రవాన్ని ఎదుర్కోవడానికి కూటమి ప్రభుత్వం అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకుంటుందని మంత్రి వివరించారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్నులు పంపిణీ



**అంకుశం న్యూస్ ఉరవకొండ జూలై 8 :** ఉరవకొండ లయన్స్ క్లబ్ పాస్ట్ రీజియన్ చైర్మన్ టి.గణేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఉరవకొండలోని ఎస్టి రెసిడెన్షియల్ స్కూల్ లోని115మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వేద మూర్తి,కార్యదర్శి శ్రీధర్ రెడ్డి,ప్రభాకర్ నాయుడు,నూర్ మహమ్మద్, లక్ష్మీనారాయణ,కృష్ణ మోహన్,తిప్పయ్య, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కదిరిలో ఎస్ఐఆర్ నమోదు ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

ఎన్నికల విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

ఎలాంటి తప్పులు లేకుండా, ఖచ్చితత్వంతో డేటా ఎంట్రీ పూర్తి చేయాలి



**అంకుశం న్యూస్ కదిరి, జూలై 08:** శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలో జరుగుతున్న ఎస్ఐఆర్ (ా×=) ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.కదిరి కి సంబంధించిన పోలింగ్ కేంద్రాల సంఖ్య 83 నుండి 86 వరకు గల ఎస్ఐఆర్ నమోదు ఫారాలను కంప్యూటరీకరిస్తున్న తీరును వారు క్షుణ్ణంగా పరిశీలించారు.రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం అక్కడ విధుల్లో ఉన్న సిబ్బందికి పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ... ఎన్నికల విభాగానికి సంబంధించిన ఈ డిజిటలైజేషన్ ప్రక్రియ అత్యంత కీలకమైనదని, ఇందులో ఎలాంటి చిన్నపాటి పొరపాట్లకు తావుండకూడదని స్పష్టం చేశారు. కంప్యూటర్లలో డేటాను నమోదు చేసేటప్పుడు అత్యంత జాగ్రత్తగా, ఖచ్చితత్వంతో వ్యవహరించాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఉన్నతాధికారులు నిర్దేశించిన కాలపరిమితి లోగా, పూర్తి నాణ్యతతో ఈ ప్రక్రియను ముగించాలని స్పష్టం చేశారు.

క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ డిజిటలైజేషన్ పనులను సంబంధిత ఉన్నతాధికారులు నిరంతరం క్షుణ్ణంగా పర్యవేక్షిస్తూ, సిబ్బందికి తగిన మార్గదర్శకత్వం వహించాలని సూచించారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఎన్నికల విధుల్లో ఎక్కడైనా, ఎవరిదైనా అలసత్వం లేదా నిర్లక్ష్యం కనిపిస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కదిరి మున్సిపల్ కమీషనర్ అజయ్ కుమార్, తహసిల్దార్ రెడ్డి శేఖర్, స్థానిక ఎంపీడీఓతో పాటు ఎన్నికల విభాగపు సూపర్ వైజర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ పిల్లలను ఆకట్టుకున్న నాగూర్ వలి చే మ్యాజిక్ షో



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ జులై 08:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి గ్రామంలో స్థానిక శ్రీ లావణ్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ప్రముఖ మెజీషియన్ అండ్ మోటివేటర్ ఎస్ నాగూర్ వలి చే మ్యాజిక్ షో నిర్వహించడం జరిగింది. ఈ మ్యాజిక్ షో పిల్లలకు వినోదం అందించడంతోపాటు నైతిక విలువ యొక్క ప్రాముఖ్యతను ప్రదర్శన ద్వారా తెలియజేయడం జరిగిందని,స్కూల్ కరస్పాండెంట్ నాగార్జున మెజీషియన్ ను అభినందించి సత్కరించారు. ఈ షో చూసిన ప్రతి ఒక్కరు సంతోషాన్ని వ్యక్తపరిచారు పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బీఎన్ మూర్తి భౌతికకాయానికి నివాళులర్పించిన గుండుమల తిప్పేస్వామి



**అంకుశం న్యూస్ మడకశిర జూలై.08.** మడకశిర మండలం బచ్చులపాళ్యం గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీ బీఎన్ మూర్తి అనారోగ్యంతో మరణించగా, వారి భౌతికకాయానికి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి రాష్ట్ర ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుండుమల తిప్పేస్వామి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బీఎన్ మూర్తి ప్రజాసేవలో చేసిన సేవలను స్మరించుకుంటూ, వారి మరణం కుటుంబ సభ్యులకు, గ్రామ ప్రజలకు, పార్టీ శ్రేణులకు తీరని లోటని పేర్కొన్నారు. భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్సార్





**వైఎస్సార్ సంక్షేమ పాలనను మళ్లీ తీసుకురావాలి**
**వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తున్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందాం**
**కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బి. ఎస్ మక్బూల్**

అంకుశం,న్యూస్,కదిరి,జూలై:8:మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందని కదిరి వైస్సార్సీపీ సమన్వయ కర్త బి. ఎస్ మక్బూల్ అన్నారు.మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 77వ జయంతి సందర్భంగా కదిరి మున్సిపాలిటీ నందు వైఎస్సార్ విగ్రహాలకు వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఘనంగా నివాళులర్పించారు.దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి వైఎస్సార్ సేవలను స్మరించుకున్నారు.మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి పేరు పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. రైతులు,పేదలు, విద్యార్థులు,మహిళల సంక్షేమం కోసం ఆయన అమలు చేసిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు.ఆరోగ్యం, విద్య,సాగునీటి రంగాల్లో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి పనిచేసిన గొప్ప నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. ఆయన ఆశయాలు, ఆదర్శాలను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు.వైఎస్సార్ సంక్షేమ పాలనను మరోసారి రాష్ట్రంలో తీసుకురావాలంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందని,ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేసి ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఒటౌన్ కన్వీనర్లు పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా అనుబంధ సంఘాల నాయకులు, నియోజకవర్గ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటం

**ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది..............**




**అంకుశం న్యూస్, అనంతపురం, జూలై : 8** విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని విద్యార్థులు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని రాష్ట్ర చైర్మన్ డివి కృష్ణ యాదవ్ అన్నారు ఈ సమావేశం లో రాష్ట్ర చైర్మన్ డి.వి క్రిష్ణ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థి నాయకులను, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. భవిష్యత్ లో ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్రంలో విద్యార్థుల, యువత, నిరుద్యోగ సమస్య మీద ప్రణాళిక బద్ధం గా రాజీ లేనటువంటి పోరాటం చేస్తుందని తెలియచేశారు. పెండింగ్ ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ విడుదలే చేయాలి. ాజ, ా, దీజ , మైనారిటీ వసతి గృహాలలో మౌలిక వసతులు కల్పించాలి. ధరలకు అనుగుణంగా వసతి గృహాలలో మెస్ చార్జీలు పెంచాలి. ప్రైయివేట్, కార్పొరేట్ పాఠశాలల్లో తమిళనాడు తరహాలో ఫీజులు నియంత్రణ మీద సమగ్ర చట్టం చేయాలి. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ఉచితంగా కేటాయించిన సీట్లు విద్యారుల తల్లిదండ్రుల నుండి ఎలాంటి రుసుము వసూలు చేయకూడదు. ప్రభుత్వ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల గుర్తుపును రద్దు చెయ్యాలి. పాఠశాలల ఫీజులు వివరాలను, టీచింగ్ సిబ్బంది వివరాలను నోటీసుల బోర్డులో వెయ్యాలి. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు అన్నీ విభాగాలలో ఖాళీలను భర్తీ చేసి ఉద్యోగ అవకాశలను కల్పించాలి. రాష్ట్రంలో ఉన్న విశ్వావిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చెయ్యాలి.
రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వాలి.
ప్రతి సంవత్సరం ఱాజ అన్నట్లుగా నోటిఫికేషన్ ఇవ్వాలి.
యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత ఇవ్వాలి పై తెలిపిన విద్యా రంగ సమస్యల మీద చర్చ చేయడం జరిగింది. అనంతరం నూతన ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్ర కమిటీని గౌరవ చైర్మన్ గారు ప్రకటించడం జరిగింది.ఈ సమావేశానికి అనంతపురం జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. నూతన అధ్యక్షులు గా వలిపి. ఉత్తన్న, రాయలసీమ జిల్లాల కన్వీనర్ గా అమర్ యాదవ్, ఉపాధ్యక్షులు ముక్తార్ భాష, సాయి కార్యదర్శి గా సతీష్, ప్రశాంత్, వెంకట్ గౌడ్, సుధాకర్ నాయక్,గంగ రాజు,రాజు, సిద్దు, నరసింహులు, గోపి, అనిల్ అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## తాళ్లపాక శ్రీ చెన్నకేశవ, శ్రీ సిద్ధేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల గోడపత్రికల ఆవిష్కరణ

**జూలై 24 నుండి ఆగస్టు 3 వరకు వైభవంగా బ్రహ్మోత్సవాలు -- టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర**



**అంకుశం న్యూస్ తిరుపతి జూలై 8** అన్నమయ్య జిల్లా తాళ్లపాకలోని శ్రీ చెన్నకేశవస్వామి మరియు శ్రీ సిద్ధేశ్వరస్వామివారి ఆలయాల్లో నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాల గోడపత్రికలను టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర బుధవారం తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈవో రవిచంద్ర మాట్లాడుతూ, జూలై 24 నుండి ఆగస్టు 3వ తేదీ వరకు రెండు ఆలయాల్లోనూ బ్రహ్మోత్సవాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. జూలై 24న అంకురార్పణంతో ఉత్సవాలకు శ్రీకారం చుడతామని, జూలై 25 నుండి ఆగస్టు 2 వరకు స్వామి, అమ్మవార్లు ప్రతిరోజూ వివిధ దివ్య వాహనాలపై మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నట్లు చెప్పారు. అలాగే జూలై 30న సాయంత్రం 6 గంటలకు కల్యాణోత్సవం, ఆగస్టు 3న సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలు, క్యూలైన్లు, ఆర్చీలు, ఫ్లెక్సీలు తదితర ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజూ వాహనసేవల సందర్భంగా భజనలు, కోలాటాలు, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించాలని సూచించారు. అధిక సంఖ్యలో భక్తులు బ్రహ్మోత్సవాల్లో పాల్గొని శ్రీ చెన్నకేశవస్వామి, శ్రీ సిద్ధేశ్వరస్వామివారి దివ్య కటాక్షానికి పాత్రులు కావాలని ఈవో ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జేఈవో డా. ఎ. శరత్, సీఈ టి.వి. సత్యనారాయణ, డిప్యూటీ ఈవో శ్రీమతి ప్రశాంతి, టెంపుల్ ఇన్స్పెక్టర్ దిలీప్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## తిరుపతి బీజేపీ జిల్లా అధ్యక్షులు అమంచి శ్రీ నివాసులు ని సత్కరించిన రాష్ట్ర బీజేపీ చేనేత నేత గిర్రాజు నాగేష్.



**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 8** రాష్ట్ర బీజేపీ చేనేత నాయకులు గిర్రాజు నాగేష్ ఇటీవల తిరుపతి బీజేపీ జిల్లా చైర్మన్ అమంచి శ్రీ నివాసులు ని మర్యాద పూర్వకంగా కలిసి బీజేపీ ప్రగతి కోసం ఆయన చేస్తున్న సేవలకు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతి ప్రగతి కోసం బీజేపీ కృషి మరువలేనిది అన్నారు

## నేత్ర దానంతో రెండు కుటుంబాల్లో వెలుగులు నింపిన నేత్ర దాత సూర్యనారాయణ. విశ్వ దీపా సేవా సంఘం



**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 8** నేత్రదానముతో రెండు కుటుంబాల్లో సూర్యనారాయణ నేత్రదాతగా వెలుగులు నింపాడని విశ్వదీప సేవా సంఘం వ్యవస్థాపకులు కోళ్లమోరం చంద్రశేఖర్ రెడ్డి, అధ్యక్షులు గాజుల సురేష్, కార్యదర్శి జుజారు రఘు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని శాంతినగర్ కి చెందిన కీ శే గాండ్ల సూర్యనారాయణ ( 47) అకాల మరణం చెందగా విశ్వదీప సేవా సంఘం సభ్యులు వారి కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించి, వారి అంగీకారం మేరకు అనంతపురం రెడ్ క్రాస్ సొసైటీ డివై కుల్లాయప్ప ,కంటి రెట్రావైల్ సెంటర్ వారి టెక్నీషన్ జి రాఘవేంద్ర ఉదయం కంటి కార్నియా సేకరించడం జరిగింది అని తెలిపారు. నేత్రదానానికి సహకరించిన దాత తల్లి నారాయణమ్మ భార్య కోమల కుమారుడు మణిదీప్ కుమార్తె భార్గవి అల్లుడు అశోక్ తమ్ముళు చంద్రశేఖర్, సుధాకర్, జయరాం, ఓంకార్ బయన్న, విశ్వదీప సేవా సంఘం వారు కృతజ్ఞతలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, బిల్లు నాగరాజు, ప్రభాకర్ రెడ్డి , కేశవరెడ్డి, నాగార్జున మాధవ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే సత్తి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 08:** ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఫీజు రీయంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ పథకం,పేదలందరికి నివాస స్థలాలు వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి ప్రజల గుండెల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి చెరగని ముద్ర వేసుకున్నారని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా నియోజవర్గ కేంద్రం అనపర్తి, పెదపూడి మండలం గొల్లల మామిడాడలో వైయస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్సార్ అడుగుజాడల్లో నడుస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి తండ్రికి మించి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు చూరగొన్నారన్నారు. కాగా వైయస్సార్ జయంతి అనపర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పార్టీ శ్రేణులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అనపర్తి మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి(రాంబాబు), నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సత్తి సూరారెడ్డి, సత్తి వెంకటరెడ్డి బ్రదర్స్, మాజీ సర్పంచ్ వారా కుమారి, యువనేత చింతా దొరబాబు, కేతా తులసి శ్రీనివాస్, గుత్తుల రమణ, మండ రాజా రెడ్డి, నల్లమిల్లి విజయ రెడ్డి, సబ్బెళ్ళ అమ్మిరెడ్డి, సబ్బెళ్ళ సుధాకర్ రెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అనంతలోసీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రసాద్

**18మందికి రూ.11.30లక్షల చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే**



**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 8** రెండేళ్లలోని 650 మందికి ఆరున్నర కోట్ల రూపాయల మేర సీఎంఆర్ఎఫ్ కింద మేము సాయం చేస్తే.. గత వైసిపి హయాంలో కనీసం కోటి రూపాయలు కూడా ఇవ్వలేదని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఆయన ఇవాళ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 18 మందికి 11 లక్షల 30 వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారని అన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సలు పొందిన వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నారన్నారు. ఇప్పటికే 32 విడతల్లో 650 మందికి ఈ సాయం అందిందన్నారు. మొత్తం ఆరున్నర కోట్ల రూపాయల సహాయం అందించినట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో కోటి రూపాయలు కూడా అందించలేదన్నారు. ఓవైపు ప్రజల ఆరోగ్యంతో పాటు సంక్షేమం, అభివృద్ధి సమపాలెంలో ముందుకు తీసుకెళుతున్నారన్నారు. గత ఐదేళ్లలో జగన్ రెడ్డి 10 లక్షల కోట్లు అప్పులు పెట్టి పోతే.. కేవలం ఏడాదిలోని ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పింఛన్లు కూడా అందిస్తున్నారని చెప్పారు.

## విజయవాడ పార్లమెంట్ పరిధిలో1.815 కోట్ల అంచనా వ్యయంతో 1.71 కిలోమీటర్ల రోడ్డు పనులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**విజయవాడ పార్లమెంట్ అభివృద్ధి కి కేరాఫ్ అడ్రస్ గా మారిన కేశినేని చిన్ని**




**అంకుశం న్యూస్ విజయవాడ జూలై 8** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఏ కొండూరు మండలానికి ఎంపీ కేశినేని చిన్ని చొరవతో మరో లబ్ధి చేకూరనుంది.ఇప్పటికే విజయవాడ పార్లమెంట్ లో అభివృద్ధి కార్యక్రమాలకు అంబాసిడర్ గా మారిన కేశినేని చిన్ని తాజాగా మరో అభివృద్ధి కార్యక్రమానికి తోడ్పాటు అందించారు తిరువూరు నియోజకవర్గంలో ఏ కొండూరు మండలంలో నివాస ప్రాంతాలకు అనుసంధానం చేసే రోడ్డుకు కేంద్రం ఆమోదం తెలిపింది.

ఈ సందర్భంగా ముందుగా తన విజ్ఞప్తి మేరకు ఏ కొండూరు మండలం లో రోడ్డు పనికి ఆమోదం తెలిపిన కేంద్రానికి ఎంపీ చిన్ని కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా కేంద్రం నుంచి ఆమోదం పొందిన లేఖను విడుదల చేశారు ప్రధానంగా విజయవాడ పార్లమెంటు పరిధిలోని ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన-4, బ్యాచ్-1 2026 -27 కింద1.815 కోట్ల అంచనా వేంతో1.71 కిలోమీటర్ల రోడ్డు పనిని కేంద్రం ఆమోదించింది ముఖ్యంగా రహదారులు గ్రామీణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడమే కాకుండా రాష్ట్ర సామాజిక ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేయడంలో కీలక పాత్ర ఈ రహదారులు పోషిస్తాయని లేఖలో పేర్కొంది. ఇప్పటికే కిడ్నీ సమస్యలతో ఎంతోమంది బాధితులు ఏ కొండూరు మండలంలో ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో వారికి మంచి త్రాగునీరు అందించడంతోపాటు తాజాగా కనెక్టివిటీ రోడ్లను కూడా ఎంపీ కేశినేని చిన్ని ఏ కొండూరు మండలానికి అందించారు. ఎంతో కాలం నుండి సరైన కనెక్టివిటీ రోడ్లు లేక ఇబ్బంది పడుతున్న ఏ కొండూరు మండలానికి ఎంపీ చిన్ని కనెక్టివిటీ రోడ్డు తీసుకువచ్చి అక్కడి ప్రజలకు బాసటగా నిలిచారు.

అడిగిన వెంటనే విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏ కొండూరు మండలానికి రోడ్డు పనిని మంజూరు చేసిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు ఎంపీ చిన్ని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు రాబోయే రోజుల్లో విజయవాడ పార్లమెంట్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలియజేశారు

## అనంతలోఎస్ఐఆర్ నమోదు ప్రక్రియ ను పరిశీలించిన అనంత వెంకటరామిరెడ్డి



**అంకుశం న్యూస్అనంతపురం, జులై 08;** అనంతపురం జిల్లా అనంతపురం నియోజకవర్గ పరిధిలో గలఅనంతపురం నగరంలోని 2వ రోడ్డులో గల 65వ సచివాలయంలో జరుగుతున్న ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను అనంతపురం జిల్లా వైయస్సార్ సీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియ ఎంత శాతం పూర్తి చేశారంటూ అధికారులను ఆరా తీశారు. అర్హులైన ఏ ఒక్కరి ఓటు తొలగకుండా చూసుకోవాలని, ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలన్నారు. మన ఓటు మన హక్కు గా భావించి ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ ను నమోదు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ టీవీ చంద్రమోహన్ రెడ్డి, స్థానిక నాయకులు వెంకటసుబ్బరావు, మోహన్, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో వైఎస్ఆర్సీపి జెండా ఎగురవేస్తాం.!

**–రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో విశ్వనాథరెడ్డి**



**పోరుమామిళ్ల, జులై 08(అంకుశం పత్రిక):** వైఎస్ఆర్సీపి బద్వేల్ నియోజకవర్గం అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాధ్ రెడ్డి ఆధ్వర్యంలో పోరుమామిళ్ల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. పార్టీ కార్యాలయంలోని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం నియోజకవర్గంలోని ఏడు మండలాల నుంచి వచ్చిన వందలాది మంది వైఎస్ఆర్సీపి కార్యకర్తలు, అభిమానులు, నాయకులు వెంటరాగా క్లబ్ ఎదురుగా వున్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి గజమాలను అలంకరించడం జరిగింది. అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా విశ్వనాధ్ రెడ్డి మాట్లాడుతూ... రాజశేఖర్ రెడ్డి జీవించివున్న కాలంలో ఆయనతో కలిసి తిరిగేవాడినని గుర్తు చేస్తూ ఆయన మార్గమే మాకు అనుసరనీయం, ఆదర్శం అన్నారు. వైఎస్ఆర్ తక్కువ కాలం ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని, ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు. ఏ ముఖ్యమంత్రికీ లేని గుర్తింపు వైఎస్ఆర్ కు మాత్రమే ఉంది అన్నారు. ఆయన ప్రవేశ పెట్టిన పథకాలు ఈనాటికి నిర్విరామంగా కొనసాగుతున్నాయని, ఎవరు ముఖ్యమంత్రిగా వచ్చినప్పటికీ, ఎవరెన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ కాన్సెప్ట్ మాత్రం వై ఎస్ రాజశేఖర్ రెడ్డిదే అన్నారు. ఆయన తనయుడు జగన్ మోహన్ రెడ్డి కూడా తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ ముందుకుపోతున్నారన్నారు. జగన్ తమ్ముడు వై ఎస్ అవినాష్ రెడ్డి నాయకత్వంలో మేమంతా కడప జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో, 2029 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా వైఎస్ఆర్సీపి జెండా ఎగురవేసే దిశగా ముందుకుపోతున్నాం అన్నారు.

## ఉద్యోగులు, ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేకి వినతి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 08:** అనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డిని ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ (ఏపీ జేఏసీ), ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలుసుకుని విడివిడిగా వినతి పత్రాలు సమర్పించారు.

ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చొరవ చూపాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కోరారు.

?కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని సానుకూల నిర్ణయాలు తీసుకున్నప్పటికీ, పీఆర్సీ, డీఏల మంజూరు, సరెండర్ లీవ్ బకాయిల చెల్లింపు, సిపిఎస్ ఉద్యోగుల సమస్యల వంటి ప్రధానాంశాల్లో తీవ్ర కాలయాపన జరుగుతోందని జేఏసీ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. మూడేళ్లు గడుస్తున్నా ఇంతవరకు 12వ పీఆర్సీ కమిషన్‌ను నియమించకపోవడం, నియమించబడిన పీఆర్సీ చైర్మన్ రాజీనామా చేసినా కనీసం కొత్త చైర్మన్‌ను నియమించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికే 4 డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, హెల్త్ కార్డ్స్ వ్యవస్థను సక్రమంగా పని చేయించేలా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ వేగవంతం చేయాలని, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ మంజూరు చేయాలని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వారు విన్నవించారు. జూలై 26 లోగా ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని జేఏసీ నేతలు స్పష్టం చేశారు.

?మరోవైపు ఫ్యాప్టో ప్రతినిధులు ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల టెట్ మినహాయింపు అంశంపై ఎమ్మెల్యేకు ప్రత్యేక మెమోరాండం అందజేశారు. విద్యా హక్కు చట్టం ప్రకారం సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు సైతం ప్రమోషన్ల కోసం టెట్ ఉత్తీర్ణత సాధించాలన్న సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విధుల్లో ఉన్న ఉపాధ్యాయులు పరీక్షలకు ప్రిపేర్ కావడానికి తగిన సమయం దొరకదని, దీనివల్ల సెలవులు పెట్టాల్సి వచ్చి విద్యారంగానికి నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు.

## ఇడుపులపాయలో దివంగత నేత వై యస్ ఆర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న శ్రీ సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉ కదిరి కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జ్ కేఎస్ షానవాజ్



**అంకుశం న్యూస్, కదిరి,జూలై :8:** కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్బంగా ఇడుపులపాయలో వైస్సార్ ఘాట్ వద్ద ఏపీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి వైస్ షర్మిల రెడ్డి వైస్సార్ కి నిబాలులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎస్ షానవాజ్ వైస్సార్ కి నివాళులర్పించారు. అనంతరం ఎస్టేట్ లోని షర్మిలమ్మ నివాసంలో వారి కుటుంబసభ్యులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రంగాపురం గ్రామ వైయస్ఆర్సీపీ నేతలు ఆధ్వర్యంలోవైఎస్ఆర్77వ జయంతి వేడుకలు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 08:** స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బిక్కవోలు మండలం రంగాపురం గ్రామ వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు.

## కదిరి ఖాద్రీ వడ్డెర్ల సంక్షేమ సంఘం కమ్యూనిటీ కళ్యాణ మండపం నిర్మాణ పనులను పరిశీలించిన కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్



అంకుశం న్యూస్,కదిరి,జూలై:8:కమ్యూనిటీ కళ్యాణ మండపం నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి,పనులు నాణ్యతతో పాటు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచనలు చేశారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శానిటేషన్ పనులనుపరిశీలించిన రావులపాలెం డిప్యూటీ ఎంపీడీఓ



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 08:** రావులపాలెం పరిధిలోశానిటేషన్ పనులనుపరివేక్షనలో బాగంగా కోమరాజులంక గ్రామంలో శానిటేషన్ పనులను పరిశీలించిన డిప్యూటీ ఎంపీడీఓ వివిఎన్ వీరేష్. మండలం పరిధిలోని కోమరాజులంక గ్రామంలో బుధవారంనాడు ఆయన పర్యటించి శానిటేషన్ పనులను వివరాలను పరిశీలించారు. స్వచ్ఛ పదం స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించారు ప్రతి బుధవారం నిర్వహించవలసిన స్వచ్ఛ పదం కార్యక్రమాన్ని మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు నిర్వహించాలన్నారు. సదరు పిఆర్ వన్ యాప్ నందు వివరాలు నమోదు చేయవలసిందిగా ఆయన ఆదేశించారు

## పోలీస్ శాఖలో హోంగార్డు సేవలు ఎంతో విలువైనవి

**?పదవీ విరమణ చేసిన హోంగార్డుకు రూ.4,92,740/- ఆర్థిక సాయం అందజేసిన ఎస్పీ పి.జగదీష్,**



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం జూలై 8** అనంతపురం జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డు సేవలు ఎంతో విలువైనవని బాగా పనిచేసే పోలీస్ శాఖ ప్రతిష్ట పెంచడంలో హోంగార్డులు కృషి కూడా ఉన్నదని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ అన్నారు అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో ?జిల్లాలో హోంగార్డుగా సేవలందించి పదవీ విరమణ పొందిన హోంగార్డు పి.విశ్వనాథ్ కు లిజిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ లి ఆర్థిక సాయం అందించారు. సాటి హోంగార్డులు అండగా నిలిచారు. తోటి ఉద్యోగి పట్ల జిల్లాలోని హోంగార్డులందరూ కలిసి సేకరించిన రూ. 4,92,740/- మొత్తాన్ని చెక్కు రూపంలో ఈరోజు లిజిల్లా ఎస్పీ పి.జగదీష్, లి చేతుల మీదుగా పి.విశ్వనాథ్ కు చెక్కు రూపంలో అందజేశారు. ? ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ ... ”పోలీస్ శాఖలో హోంగార్డుల సేవలు ఎంతో కీలకమైనవి. విధి నిర్వహణలోనే కాకుండా, తోటి ఉద్యోగి పదవీ విరమణ చేసినప్పుడు వారందరూ కలిసికట్టుగా స్పందించి ఇంత పెద్ద మొత్తంలో ఆర్థిక సాయం అందించడం అభినందనీయం. ఈ నిధులు పి.విశ్వనాథ్ గారి విశ్రాంత జీవితానికి, వారి కుటుంబ భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడతాయి. హోంగార్డుల మధ్య ఉన్న ఈ ఐక్యత, సేవాభావం అందరికీ ఆదర్శం.” ఈ కార్యక్రమంలో హోంగార్డు ఇన్చార్జి ఆర్ ఎస్ ఐ జాఫర్, ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ మరియు సహచర హోంగార్డులు, తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ వ్యాన్ హెచ్.ఐ.వి. పరీక్షా కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్



**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి ,జూలై ,8:** శ్రీ సత్యసాయి జిల్లాలో మొబైల్ వ్యాన్ హెచ్.ఐ.వి. పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టరు జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఆంధ్ర ప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు, శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టరు కార్యాలయ ఆవరణలో సంచార హెచ్.ఐ.వి. (ఎ×ఎ) పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టరు గారు జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఆసుపత్రికి వెళ్లి హెచ్.ఐ.వి. పరీక్షలు చేయించుకోలేని మారుమూల ప్రాంతాల ప్రజల కోసం ఈ ప్రత్యేక సంచార వాహనాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. లిజిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని సుదూర ప్రాంతాలు, సరైన రవాణా సౌకర్యాలు లేక ఆసుపత్రులకు రాలేని నిరుపేదలకు వారి గ్రామాల వద్దకే వెళ్లి ఈ వాహనం ద్వారా పరీక్షలు నిర్వహిస్తారు.హెచ్.ఐ.వి సంక్రమించే అవకాశం ఎక్కువగా ఉన్న సమూహాలు (ఎఅస్త్రష్ట-తీఅంఎ స్త్రతీశీబజూం) ఉన్న ప్రాంతాలలో మరియు వివిధ పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు ఈ సంచార కేంద్రం ద్వారా ప్రత్యేక వైద్య సేవలు, ఉచిత పరీక్షలు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పరీక్షలతో పాటు హెచ్.ఐ.వి నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడమే ఈ ప్రాజెక్ట్ యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో డా. ఫైరోజా బేగం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి (ఐవీడనూ) డా. అనుపమ జేమ్స్ జిల్లా లెప్రసి, ఎయిడ్స్ నియంత్రణ అధికారి,వెంకట రత్నం జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ రమణ సూపర్ వైజర్,రమణ సి. పి. ఓ ,నారాయణ స్వామి,వెంకట్ లింక్ వర్కర్ స్కీమ్,జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం సిబ్బంది, మరియు సంచార హెచ్.ఐ.వి. పరీక్షా కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత ప్రధానమైన ఆయుధం.........



**కనిగిరి జూలై 8 అంకుశం న్యూస్** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని పోతవరంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ బుధవారం ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా దారపనేని అధికారులతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించి, తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించాలని కోరారు. బి ఎల్ ఓ లు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే, ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, ఓటర్ల వివరాల నమోదు, డిజిటలైజేషన్ ప్రక్రియ లను దారపనేని పరిశీలించారు. 2002 ఓటర్ లిస్టులో అమ్మా, నాన్న పేరు సీరియల్ నెంబర్ మ్యాపింగ్ చేసి ఓట్లను క్రమబద్ధీకరించాలని అధికారులను కోరారు. 2002 సర్ ఓటర్ లిస్టులో పేరు ఉండి అదేవిధంగా 2025 ఓటర్ లిస్టులో పేరు ఉన్నవారు కూడా సెల్ఫ్ మ్యాపింగ్ చేయించుకుంటే మంచిదని దారపనేని అన్నారు. అలాంటివారు బిఎల్ఓ ల వద్దకు వెళ్లి సెల్ఫ్ మ్యాపింగ్ అని చెప్పాలన్నారు. సర్ లో సేకరించిన సమాచారాన్ని వెంటనే డిజిటలైజ్ చేసి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఓటర్ల జాబితా రూపొందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు గ్రామ టిడిపి నాయకులు దారపనేని రాజేంద్రప్రసాద్, పోతవరం టిడిపి నాయకులు చెనికల చినమాల కొండయ్య (బొజ్జయ్య), మాధవరావు, మానం మల్లికార్జున రావు, వీఆర్వో చెన్నకేశవులు, బి ఎల్ ఓ రాధా, వీఆర్ఏ మస్తాన్ పాల్గొన్నారు.